విద్యార్థులకు స్కిట్, కవితలు, పాటల రచన పోటీలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే)ఎలక్టోరల్ లిటరసి క్లబ్ ఆధ్వర్యంలో హై స్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు స్కిట్, కవితల పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందజేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. స్కిట్ పోటీలకు 9 నుంచి 12వ తరగతి చదువుతున్న వారు ఒక కేటగిరీగా, డిగ్రీ ఆపైన చదువుతున్న వారు ఒక కేటగిరీగా నామినేషన్లు తీసుకోబడునని తెలిపారు. యువ, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొనేలా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నైతిక%శీ%గా ఓటు వేయడం, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా ఉండాలన్నారు. ఇలా వచ్చిన స్కిట్ లలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతికి 10 వేలు, రెండో బహుమతికి 8 వేలు, మూడో బహుమతికి 5 వేలు, వీటితో పాటు సర్టిఫికేట్ ఇవ్వబడునని అన్నారు. ఈ స్కిట్ లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో దేనీలోనైనా చేయవచ్చునని, జిల్లా స్థాయిలో ఎన్నికకాబడిన స్కిట్ లను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ బహుమతికి 20 వేలు, ద్వితీయ బహుమతికి 15 వేలు, తృతీయ బహుమతికి 12 వేలతో పాటు సర్టిఫికేట్లు అందజేస్తారని తెలిపారు. 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు పద్యాలు, కవితలు, పాటల రచన పోటీలు, వీటిలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి 5వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతికి 4వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతికి 3వేలు, సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతికి 10వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతికి 8 వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతికి 5వేలు, సర్టిఫికేట్ ఇస్తారని, పాటలు, పద్యాలు, కూడా నాలుగు భాషలలో దేనీలోనైనా ఉండవచ్చునని అన్నారు. జిల్లాలోని 9,10వ తరగతి విద్యార్థులు తమ పేర్లను తమ పాఠశాల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి, ఇంటర్ విద్యార్థులు తమ కళాశాల ద్వారా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు ఈనెల 11 లోపు పంపాలని కోరారు. వీరు స్కిట్, కవితలు, పాటల, పద్యాల రచన విభాగంలో పోటీ పడవచ్చునని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ విద్యార్థులు మాత్రం స్కిట్ విభాగంలో పోటీకి పంపండి అని, 11వ తేదీ లోగా తమ కళాశాల ద్వారా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాలనికి పంపాలని కోరారు. హైస్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు తమ స్కిట్స్ ను ఈనెల 16 న కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రదర్శించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన అన్నీ ఎంట్రీ లని ఎన్నికల కమీటీ పరిశీలించి, సెలెక్ట్ చేయబడునని అన్ని పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులు, అన్ని కాలేజీలలోని ఇంటర్, డిగ్రీ, కళాశాలల విద్యార్థులు ఆయా కేటగిరీలలో వారి నామినేషన్లు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి కోరారు.

కృష్ణ జన్మాష్టమి వేడుకలు

కరీంనగర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే)కరీంనగర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువారం నగర ప్రథమ పౌరురాలు యాదగిరి అపర్ణ రావు నగరంలోని సాయినగర్ లో గల శ్రీ కృష్ణ మందిరాన్ని సంధర్శించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయి మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరేం సర్పంచ్ రాజ్యలక్ష్మీ, సాయి నగర్ టీఆర్ఎస్ నాయకులు పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ అన్ని సరిగా ఉన్న గ్రామ సర్పంచ్ కట్టడం కూల్చివేత

లేని సమయంలో పునాదిని, భీస్మెట్ ను కూల్చివేశారు

గజా నాయక్ తాండ బాధితుడు హాజీద్

కామారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే) గజా నాయక్ తండ సర్పంచ్ ఘనపురం ఉపసర్పంచ్ మల్లేష్ యాదవులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గజ్జ నాయక్ తండ పదో వార్డ్ మెంబర్ హాజీద్ అన్నారు. తమ వద్ద అన్ని పత్రాలు సరిగానే ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి తన అన్న వహాబ్ భాష పేరు పై ఉన్న స్థలంలో గ్రామ పంచాయతీ నుండి పర్మిషన్ తీసుకుని ఇంటినీ నిర్మించేందుకు పునాది తీసి, భీస్మెట్ నిర్మిస్తున్నానని అన్నారు. ఈ మధ్యకాలంలో ఘనపురం ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, గజ్జ నాయక్ తండ సర్పంచ్ అంజి నాయక్ లు ఈ భూమి తమదంటూ నువ్వు ఎలా కడుతున్నావని ఇబ్బందుల గురి చేస్తున్నారని బెదిరించడం జరిగిందన్నారు. బుధవారం రోజు మా ఇంట్లో ఒకరికి జ్వరం రావడంతో వారిని తీసుకొని కామారెడ్డి ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని, ఆ సమయంలో జెసిబి ని తీసుకొని వచ్చి నిర్మించిన బీస్మెట్ ను ధ్వంసం చేశారన్నారు. వారిపై గురువారం సాయంత్రం మాచరెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. అధికారులు వారిపై తగిన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాను అన్నారు.

కళ్ళకు గంతలు కట్టుకొని ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

కరీంనగర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే) విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను (అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్, యుఆర్ఎస్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్, డీఎల్ఎంటి మెసెంజర్, పార్ట్ టైం ఇన్ స్పెక్టర్స్, ఐఈఆర్ పీ) వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినీమం టైం స్కేల్ అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు అన్నారు. నల్ల రిబ్బన్ తో కళ్లకు గంతలు కట్టుకొని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ఆధ్వర్యంలో వినూత్న నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా 7వ రోజుకు చేరుకుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగులకు జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న మహిళ ఉద్యోగులందరికీ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు.

సంఘీభావం తెలిపిన పలు సంఘాలు..

రిలే నిరాహార దీక్షలకు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ కొమ్మెర శ్రీనివాసరెడ్డి, ఎస్టీయు టీఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శనిగరపు రవి, టీపీయూఎస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చందర్ రెడ్డి, ఎస్టీయు టిఎస్ రవీంద్ర చారి కట్ట, రాజేశ్వర్, రంగారావు, తిరుపతి రావు, రామస్వామి, సత్యనారాయణ, శ్రీనివాస రాజు, సత్యం, శశిరాజు, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఖాద్రి, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మెన్ జక్కోజు వెంకటేశ్వర్లు, డీటీఎఫ్ రాష్ట్ర సెక్రెటరీ తిరుపతి, చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉమారాణి, టీఎస్పీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ బండ నరసింహారెడ్డి, టీపీయుఎస్ రాష్ట్ర సెక్రటరీ వేణు కుమార్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్ లు మద్దతుగా వచ్చి సంఘీభావం తెలిపారు. అలాగే వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్ సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని, ముఖ్యమంత్రి కేసీఆర్ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మెప్మా, సెర్ప్, ఆర్టీసీ, జూనియర్ లెక్చరర్స్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలను ఏ విధంగా రెగ్యులర్ చేశారో అలాగే సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఎంఎస్ జిల్లా అధ్యక్షులు దీప్తి, సుకన్య, వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు జిలాని, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల జిల్లా అధ్యక్షుడు కనుకుల రమేష్, మహేష్, అశోక్, అయోధ్య, డీపీఓ స్టాఫ్ రాజశేఖర్, శ్రీనివాస్, అన్ని మండలాల నుంచి 450 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. మధ్యాహ్న సమయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రెటరీ నరహరి లక్ష్మారెడ్డి, సొల్లు అజయ్ వర్మ, బీజేపీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, నాయకులు తిరుమల్ రెడ్డి, మాధవరెడ్డి,ఎస్ జిటియు జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ వేణుగోపాలరావు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సైదాపూర్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ లు దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు.

11 నుంచి అంగన్వాడీల సమ్మె కు సిద్ధం ఉండండి

జిల్లాలో మూత పడనున్న అంగన్వాడీ కేంద్రాలు.. సమ్మెలోకి 3065 అంగన్వాడీలు

ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించాలి

అంగన్వాడీ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : నరాటి ప్రసాద్

కొత్తగూడెం/సెప్టెంబర్ 7(వాయిస్ టుడే) : తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ %డ% హెల్పర్స్ ల సర్వీస్ క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం ఉపాధ్యాయులకు ఇస్తున్న దానికి సమానంగా ఇవ్వాలని, ప్రధాన డిమాండ్ ల తో పాటు 19 రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రం లో ఏఐటీయూసీ – సీఐటీయూ జాక్ గా ఏర్పడి ప్రభుత్వం కు ఈ నెల సమ్మె నోటిస్ ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్నారు. ఈ నేపథ్యం లో ఈ నెల 11 నుంచి అంగన్వాడీ లు సమ్మె బాట పట్టనున్నారని, అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద జరిగిన సమావేశం లో తెలిపారు.రాష్ట్రం లో సుమారు 60 వేల మంది అంగన్వాడీ లు ఉండగా భద్రాద్రి జిల్లా లో 3065 మంది టీచర్ లు ఆయాలు పనిచెస్తున్నారు. అందులో 1339 మంది టీచర్లు, 519 మంది మినీ టీచర్లు, 1207 మంది ఆయాలు ఉన్నారని, వారందరూ 11 నుంచి సమ్మెబాట పట్టనున్నారని తెలిపారు. సమ్మె నేపథ్యం లో అంగన్వాడీ లపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు .ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా సమ్మెను విచ్ఛిన్నం చెయ్యాలనుకోవటం తగదని అన్నారు. గత 48 ఏళ్లుగా ఐసిడిఎస్ లో గౌరవ వేతనం పేరుతో మహిళలను వెట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. భద్రతలేని బ్రతుకులు చాలి చాలని వేతనం తో ఇంకా ఎన్నాళ్లు పనిచేయాలని ఆవేదన చెందుతున్నారని, తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గొనె మణి , ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ , రాష్ట్ర కమిటీ సభ్యులు పాయం శ్రీ లత , రూప , సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్న పట్టించుకోని అధికారులు

చేవెళ్ల...సెప్టెంబర్ (వాయిస్ టుడే)శంకర్పల్లి మండల పరిధిలో మోకిల గ్రామంలో మెయిన్ రోడ్డు పైన గల కిరాణా షాపులో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు.ఉదయం ఆరు గంటల నుంచి విక్రయించి అనేకమంది జీవితాలతో చెలగాట మాడుతున్నారు. ఉదయం నుండే నిత్యం కిరాణా వస్తువులు దొరికే షాపులో మద్యం దొరకడం వల్ల మండలాలకు వెళ్లి కొన్ని తెచ్చుకునే పని లేకుండా గ్రామంలో దొరకడం వల్ల అలవాటు చేసుకుని ఆరోగ్యం పాడై ఆసుపత్రులపలై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి గ్రామాల నుండి వచ్చి రోజువారి కూలీ పని చేసుకునేవారు రోజు తాగడం వల్ల అప్పులపాలు అవుతున్నారు. పలు రాష్ట్రాల నుండి గంజాయి విక్రయిస్తున్నట్టుగా స్థానికులు మొరపెట్టుకున్నారు.నిషేధిత గుట్కాలు కూడా విక్రయిస్తున్నట్లు తెలిపారు. కావున ఆ యొక్క షాప్ యజమాని పైన దృష్టి సారించి సరియైన చర్యలు తీసుకోగలరని పోలీసు వారిని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

బీసీ మహిళా సంఘము అగ్రకులాలకు ఓటేసి అధికారం ఇస్తే బిసీలకు పస్తులు.. వాళ్లకు ఆస్తులు

అరవై మంది బిసి ఎంఎల్ఎలు, 9 మంది పార్లమెంటు సభ్యులు, 9 మందికి మంత్రి పదవులు, బిసికి ముఖ్యమంత్రి పదవి దక్కితే బీసీల బతుకులు మారుతాయా...? అనే సందేహం చాలా మందిలో ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్య దేశంలో పాలనలో, జాతి సంపదలో అందరికీ సమాన అవకాశాలు దక్కాలి. అందరూ ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వంతో జీవించాలి. కానీ నేడు అగ్రకుల నాయకులు ప్రజాస్వామ్యాన్ని 'కులస్వామ్యం'గా మారుస్తున్నరు. 'రాజకీయ అధికారాన్ని అందుకోలేని కులాలు–చరిత్రలో కనుమరుగవుతాయి' అని అంబేద్కర్ ఏనాడో చెప్పారు. మన ఒక్క ఓటే గదా ఆ దొరకు, ఈ రెడ్డికి ఓటు వేద్దాం అని పొరపాటుపడితే మనకు అధికారం రారు, అధికారం ఉన్నవాళ్ళ దగ్గర సమస్త వనరులు, సంపద కూడబెట్టుకున్నరు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని పరిశ్రమలు, ఇది రంగం, సినిమా రంగం, ఖనిజ సంపద, భూవ్యాపారం, రైల్వే రింగ్లోడ్లు, జలయజ్ఞం కాంట్రాక్టు, కార్పొరేట్ ఆసుపత్రులు, కాలేజీలు, ఫామ్ హౌజ్లు, పాలిహౌజ్లు మొత్తం వాళ్లవే... లక్షల కోట్లను అక్రమంగా సంపాదించి, మనకు ఎంగిలి మెతుకులను వెదజల్లుతున్నారు. సంక్షేమ పథకాలు అంటు రాయితీల మత్తులో మనను ముంచి రాజ్యాధికారం వాళ్ల చేతుల్లో ఉంచుకుంటున్నరు.అన్నారు తరకేశ్వరి. జ్యోతి స్వప్న ప్రేమిలా శైలజ ప్రియా పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ

బీసీ సంఘాల సమన్వయకర్త బిజిగిరి నవీన్ కుమార్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని బీసీ సంఘాల సమన్వయకర్త బిజిగిరి నవీన్ కుమార్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని కలెక్టరేట్ రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద జరిగే ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొనసాగిన తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో పలు విధాలుగా ఉద్యమాన్ని నిర్వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే వర్ధంతి, జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ వర్ధంతి సభకు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, ప్రజా, కుల, మహిళ, విద్యార్థి ,యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిజిగిరి నవీన్ కోరారు.

జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పవన్ కుమార్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు పీపీగా తుమికి పవన్ కుమార్ ను కొనసాగిస్తూ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ వైజయంతి ఉత్తర్వులు జారీచేశారు. సిరిసిల్ల జిల్లా ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పీపీగా పనిచేస్తున్న పవన్ కుమార్ పదవీ కాలం గత నెల లో ముగియడంతో, ఇంచార్జీ పీపీ గా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు పీపీ గడ్డం లక్ష్మణ్ ను నియమించారు, అయితే పవన్ కుమార్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో తిరిగి పవన్ కుమార్ ను సిరిసిల్ల జిల్లా ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పీపీతో పాటు ఎస్సీ ఎస్టీ కోర్టు పీపీగా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎనగుర్తి గ్రామానికి చెందిన పిట్ల రాములు, కూడవెల్లి వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ సెప్టెంబర్ 7, సిద్దిపేట జిల్లా భూంపల్లి ఎనగుర్తి గ్రామానికి చెందిన పిట్ల రాములు చేపల వేటకు వెళ్లి కూడా వెళ్లి వాగులో వ్యక్తి గల్లంతు అయినా ఘటన ఎనగుర్తి గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా అక్బర్ పెట్ ,భూ%శీ%పల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన పిట్ల రాములు అనే వ్యక్తి నిన్న సాయంత్రం కూడా వెళ్లి వాగులో చేపల వేటకు వెళ్లాడు చిట్టాపూర్ చెక్ డ్యాం వద్ద తెప్ప పైన వెళ్లి వాగులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీతి ప్రవాహానికి వాగులో పడి గల్లంతు అయ్యాడు నిన్నటి నుండి గ్రామస్తులు గల్లంతయిన రాములు కోసం గాలింపు చేపట్టారు ఎలాంటి ఆచూకీ లభించలేదని ఆ గ్రామ సర్పంచ్ గుండా శంకర్ తెలిపారు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు వాగులో చేపలకు వెళ్లి విలువైన ప్రాణాలు కోల్పో వద్దని సర్పంచ్ శంకర్ సూచించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కోడూరి పరుశురాం గౌడ్

కరీంనగర్ టౌన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన కోడూరి పరుశురాం గౌడ్ ని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు. ఇట్టి నియామకం చేపట్టిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ మరియు ఇట్టి నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ మరియు నాకు సహకరించిన బీసీ నాయకులు అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పరుశురాంగౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి మరియు బీసీల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని బీసీ పథకాల ఎలా అమలు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.